క్లుప్తంగా

జీఓ 11 వెనక్కు తీసుకోవాలి

సామర్లకోట: సచివాలయ ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీఓ 11ను వెంటనే వెనక్కు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వేట్లపాలెం సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకులు వీరబల్ల లోవరాజు, మారిశెట్టి రమణ ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 40 రోజులుగా నిరసనలు తెలియజేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధుల పేరుతో కొంతమందిని పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, సర్వే విధులు తప్పనిసరిగా చేయాలని జీఓ తీసుకురావడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేల విముక్తి కోసం తాము పోరాడుతుంటే దానిపై జీఓ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మూడు నెలలకు ఒకసారి మాత్రమే ఒక సర్వే ఉంటుందని హామీ ఇచ్చి కూడా ప్రభుత్వం అప్పగించిన పనులన్నీ కొత్త జీఓ 11లో జోడించి తమను కించపరుస్తున్నారని తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

కొత్తపల్లి: కేంద్ర మాజీ మంత్రి, పీడబ్ల్యూసీ సభ్యుడు ఎంఎం పళ్లంరాజు ఆదేశాలతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాదేపల్లి సత్యానందరావు ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పాడలో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఉప్పాడ బీచ్‌రోడ్డు సెంటర్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. ఓట్ చోర్–గద్దె చోడ్ దేశవ్యాప్త కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ విభాగ చైర్మన్ మేడిశెట్టి నారయ్యకాపు, జిల్లా ఎస్సీసెల్ చైర్మన్ మొయ్యేటి సూర్యప్రకాష్, కొత్తపల్లి మండల ఎస్సీ సెల్ చైర్మన్ బులిపే జయరాజ్, నియోజకవర్గ బీసీ సెల్ విభాగ చైర్మన్ వానపల్లి వీరబాబు, వైస్ చైర్మన్ నంబారు కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు పలివెల మరియద్య తదితరులు పాల్గొన్నారు.

విస్తారంగా వర్షాలు



అచ్చంపేట రోడ్డుపై పారుతున్న వరద నీరు

శంఖవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో రెండు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రోజంతా వర్షం కురవడంతో ఆరు బయటకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో వరి పొలాలు నీట మునిగాయి. శంఖవరం, కత్తిపూడి, కొంతంగి గ్రామాల్లో చెరువులు నిండికుండలా దర్శనమిస్తున్నాయి. గాలి వానలకు విద్యుత్ అంతరాయం కలగడంతో గృహస్తులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షాలకు తడవడం వలన జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ–1	85558 71069
ఎంఈఓ–2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ–2	6304179606
ఉప్పాడ–3	6976476445
ఉప్పాడ–4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి–1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం–1	9492834413
కొండెవరం–2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి–1,2	9493288248
అమీనాబాద్ –1	8555818794
అమీనాబాద్–2	8332006890
యండపల్లి–1	9949563505
యండపల్లి–2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ–1	9704397769
పొన్నాడ–2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

వెలుగుల కేళి.. దీపావళి

- పండగకు ప్రజలు సన్నద్ధం
- నియోజకవర్గంలో 53 బాణసంచా దుకాణాలు
- ప్రమాదాలపై అప్రమత్తం చేస్తున్న అధికారులు



సామర్లకోటలో ఈటీసీ-టీటీడీసీ రోడ్ల మధ్య బాణసంచా షాపులు

సామర్లకోట: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకొనే పండగే దీపావళి. పండగ రోజున సాయంత్రం పిల్లలు, పెద్దలు తల స్నానం చేసి గోగుకర్రలకు తెల్లటి వస్త్రంతో తయారు చేసిన వత్తును ఉంచి దివిటీలు కొడతారు. చనిపోయిన కుటుంబ సభ్యులకు ఈ దివిటీలు వెలుగు చూపుతాయని వారి నమ్మకం. అనంతరం టపాసులు కాల్చడం జరుగుతుంది.

అందరి పండగ దీపావళి

కులం, మత తారతమ్యం లేకుండా అందరూ జరుపుకొనే పండగ దీపావళి. నరక చతుర్దశి మరుసటి రోజున ఈ పండగ జరుపుకోవడం పరిపాటి. నరకాసుర వధ జరిగిన సందర్భంగా మరుసటి రోజున చీకటిలో వెలుగు నింపేలా దీపాలు వెలిగించడం, టపాసులు కాలుస్తారు. సోమవారం నాటి దీపావళి పండగను పురస్కరించుకుని నియోజకవర్గంలో 53 బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకు ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి కురవడంతో అనేక తాత్కలిక దుకాణాల్లోని బాణసంచా తడిసిపోయింది. సామర్లకోటలో



పెద్దాపురంలోని బాణాసంచా విక్రయ షాపులు

ఈటీసీ, టీటీడీసీ ప్రధాన రోడ్డులో మొట్టమొదటిసారిగా బాణసంచా దుకాణాలకు అనుమతి ఇచ్చారు. దీపావళి రోజున మహిళలు దీపాలు వెలిగించి కార్తి



సామర్లకోట మఠం సెంటర్‌లో ప్రమిదలు కొనుగోలు చేస్తున్న భక్తులు

కానికి స్వాగతం పలుకుతారు. ఈ మేరకు ఇళ్ల వద్ద దీపాలు వెలిగించడానికి మట్టి ప్రమిదలతో పాటు, పింగాణి ప్రమిదలు మార్కెట్‌ను ముంచెత్తాయి.

ఆకాశాన్నంటుతున్న ధరలు



పండగ అంటే ఖర్చులు గుర్తొస్తున్నాయి. పండగ పేరు చెప్పి సామగ్రి, బాణసంచా ధరలు అమాంతం పెంచేస్తున్నారు. ఏటేటా ఇదే పరిస్థితి. రూ.వెయ్యి ఖర్చు చేసినా ఇద్దరు కాల్చడానికి కావలసిన టపాసులు రావడం లేదు. పిండి వంటలకు నూనె, పప్పుల ధరలు తగ్గలేదు. దీపావళి రోజులలో కూలి పనులు లేవు. గత వైఎస్సార్ సీపీ పాలనలో దీపావళి సమయంలో సెప్టెంబర్‌లో వైఎస్సార్ చేయూత, అక్టోబర్‌లో రైతు భరోసా, పీఎం కిసాన్, జగనన్న వసతి దీవెన పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండే వారు.

– యేలేటి అనంతలక్ష్మి, గృహిణి, కట్టమూరు

బాణసంచా జాగ్రత్తగా కాల్చండి



దీపావళిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలి. పిల్లలు బాణసంచా కాల్చేటపుడు జాగ్రత్తలు పాటించాలి. వారికి కాటన్ వస్త్రాలు ధరించాలి. కాళ్లకు చెప్పులు ఉండాలి. పెద్దలు దగ్గర ఉండి వారితో బాణసంచా కాల్పించాలి. నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. ఒకరిపై మరొకరు బాణసంచా వేసుకునే ఆటలు, పోటీలు వద్దు. అలా చేస్తే చర్యలు తప్పవు.

– కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, తహసీల్దార్, సామర్లకోట

పట్టణ పరిధిలో దుకాణాలు నిర్మిస్తాం



బాణసంచా వ్యాపారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

పట్టణ పరిధిలో బాణసంచా విక్రయాలకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసి దుకాణాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పఅన్నారు. ఆదివారం ఆయన పిఠాపురం–పెద్దాపురం రోడ్డులోని ఈటీసీ, టీటీడీసీల రోడ్డు మార్జిన్‌లో ఏర్పాటు చేసిన 14 తాత్కాలిక బాణసంచా దుకాణాలను పరిశీలించారు. 15 ఏళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాణసంచా విక్రయిస్తున్నారు. తాజాగా కోర్టు నిబంధనల మేరకు ఆ కళాశాలలో దుకాణాల ఏర్పాటుకు ప్రిన్సిపాల్ నిరాకరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే వ్యాపారులతో మాట్లాడుతూ దీపావళి సమయంలో బాణసంచా వ్యాపారులకు, మిగిలిన రోజులలో ఇతరులకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అంతకు ముందు తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి దుకాణాలను పరిశీలించి పలు సూచనలిచ్చారు.

చురుగ్గా విక్రయాలు

కొత్తపల్లి: మండలంలో దీపావళి సందడి ప్రారంభమైంది. మందుగుండు సామగ్రి విక్రయాలు ముమ్మరంగా సాగుతున్నాయి. గతం కంటే ఈ సారి రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నా కొనుగోళ్లు బాగానే సాగుతున్నాయి. మండలంలో తహసీల్దారు కార్యాలయం సమీపంలోని వాకతిప్ప, ఉప్పాడ, కొండెవరం, మూలపేటలో బాణసంచా దుకాణాలను భారీగా ఏర్పాటుచేశారు. కాగా ఆయా దుకాణాల వద్ద రక్షణ చర్యలు మచ్చుకైనా కనపడలేదు. కొందరు అనుమతులు లేకున్నా బాణసంచా విక్రయాలు సాగించడం గమనార్హం.

మరిడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెద్దాపురం (సామర్లకోట): స్థానిక మరిడమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందజేసి, ఏర్పాట్లను పరిశీలించారు.

కొరియర్, పార్సిల్ కార్యాలయాల తనిఖీ



సామర్లకోటలోని పార్సిల్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

సామర్లకోట: దీపావళిని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి బాణసంచా రవాణా అయ్యే అవకాశాలు ఉండడంతో జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆదివారం రాత్రి పోలీసులు కొరియర్, పార్శిల్ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ మేరకు ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌లోనికి పార్సిల్ కార్యాలయంలో పాటు పట్టణ పరిధిలోని వివిధ పార్సిల్ కార్యాలయాలు, కొరియర్ సర్వీసులలోని పార్సిల్స్‌ను పరిశీలించారు. ఈ మేరకు నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు.

కార్తికానికి పీఠికాపురి సన్నద్ధం

- ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేసిన అధికారులు
- పుణ్య స్నానాలకు పాదగయ పుష్కరిణి సిద్ధం
- 22 నుంచి ఉత్సవాలు ప్రారంభం
- కుక్కుటేశ్వరుని దర్శన వేళలు పెంపు



కార్తిక ఉత్సవాలకు సిద్ధమైన పాదగయ క్షేత్రం

పిఠాపురం: నేటి నుంచి పవిత్ర కార్తికమాసం ప్రారంభం కానుంది. శనివారం పాడ్యమి దీపాలు వెలిగించడంతో భక్తులు పూజలకు సిద్ధమవుతున్నారు. ఆలయాల్లో ఆకాశ దీపాలతో కార్తిక పూజలకు శ్రీకారం చుట్టనున్నారు. పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన మాసం కావడంతో పాదగయ పుణ్యక్షేత్రంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లతో పాటు, అభిషేకాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పాదగయ పుష్కరిణిలో పాత నీటిని తొలగించి కొత్త నీటిని నింపారు. ఈ పుష్కరిణిలో స్నానాలకే భక్తులు ప్రాధాన్యం ఇస్తుంటారు. మహిళలు ఇక్కడ పుణ్య స్నానాలు ఆచరించి పుష్కరిణిలో కార్తిక దీపాలను వదులుతుంటారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వీలుగా ఆలయ ఆవరణలోని దత్తాత్రేయ కళ్యాణ మండపాన్ని సిద్ధం చేస్తున్నారు. కార్తికం తొలి రోజు నుంచే అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండడంతో నిత్యం స్వామి వారికి లక్షపత్రి పూజ, అభిషేకాలు, మంత్రపుష్పాలు, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని భక్తులు శివ దీక్షలు స్వీకరిస్తున్నారు.

దర్శన వేళలు పెంపు

కార్తికమాస పూజల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం కుక్కుటేశ్వరస్వామి దర్శన వేళలను పెంచినట్లు అధికారులు తెలిపారు. ప్రతి రోజు తెల్లవారు జామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామి వారి ఆలయం తెరచి ఉంచనున్నారు. భక్తుల సంఖ్యను రద్దీని బట్టి మరింత సమయం తెరచి ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు

పవిత్ర కార్తిక మాసంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశాం. దూరప్రాంత భక్తులకు ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక పూజల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నాం. ఆన్‌లైన్ పూజలకు టిక్కెట్టు తీసుకున్న వారి పేరున వారు కోరుకున్న రోజు పూజలు చేసి ప్రసాదాలు పోస్టు ద్వారా పంపే ఏర్పాట్లు చేస్తున్నాం. సోమవారాలు వంటి పర్వదినాల్లో అధిక సంఖ్యలో వచ్చే భక్తులందరికీ స్వామి వారి దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నాము. కార్తిక దీపారాధనలకు అనువుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, ఈఓ, పాదగయ క్షేత్రం

పెద్దల సమక్షంలో బాణసంచా కాల్చండి

బోట్‌క్లబ్: పిల్లలు పెద్దల సమక్షంలోనే బాణసంచా కాల్చాలని రాష్ట్ర నేత్ర వైద్యుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ రావుల శ్రీరామ్ అన్నారు. స్థానిక రోటరీ హాల్‌లో ఆదివారం రోటరీక్లబ్‌లో రోటరీ గోల్డెన్ జుబ్లీక్లబ్ సమావేశం నిర్వహించారు. బాణసంచా కాలుస్తున్నప్పుడు వచ్చే వెలుగు, పొగ నుంచి కళ్లను రక్షించుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వీలుంటే కంటి అద్దాలను వినియోగించాలని అన్నారు. ఎన్ని జాగ్రత్తలు చెప్పినప్పటికీ పిల్లలు ఉత్సాహం కొద్దీ వాటిని పెడచెవిన పెడుతుంటారని, అందుకనే తల్లితండ్రులు, లేదా పెద్దల పర్యవేక్షణలో తగిన అప్రమత్తతతో బాణసంచా కాల్చాలని ఆయన వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు సమీపంలో ఉన్న కంటి ఆసుపత్రులు వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు.

గ్రూప్ టెంపుల్స్ ఈఓగా జగదీశ్వరరావు



పెద్దాపురం (సామర్లకోట): గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారిగా జగదీశ్వరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పెద్దాపురం గ్రూప్ టెంపుల్స్ ఈఓగా పని చేసిన సాయిప్రసాద్ బదిలీ కావడంతో ఏలూరు జిల్లా నుంచి జగదీశ్వరరావును నియమించగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని విశ్వేశ్వర చంద్రశేఖరస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ మేరకు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 22 నుంచి ఆలయంలో కార్తిక మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు ప్రారంభించినట్టు తెలిపారు.

వానొస్తే వాగులై.. చెరువులై..

- జలమయమవుతున్న రహదారులు, ఖాళీ స్థలాలు
- రైలు పట్టాలపైకి కొండ చెరువు నీరు
- డ్రైన్లను శ్లాబులతో మూస్తేస్తున్నా పట్టించుకోని అధికారులు
- ప్రజలకు తప్పని అవస్థలు



సామర్లకోటలోని సంపెంగతోట రోడ్డుపై వాననీటిలో ప్రయాణం

సామర్లకోట: నియోజకవర్గ పరిధిలో ఆదివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి రహదారులు చెరువులను తలపించాయి. వర్షపు నీరు డ్రైన్లలోనికి వెళ్లే మార్గం లేక ఈ పరిస్థితి ఎదురైంది. స్థానికులు, దుకాణాల నిర్వాహకులు డ్రైన్లపై శ్లాబులు వేసేస్తున్నా అధికారులు చూడనట్టు వదిలేస్తుండడంతో అవస్థలు తప్పడం లేదు. అలాగే రోడ్డు కంటే ఎత్తుగా డ్రైనుపై స్లాబ్ వేయడంతో నీరు పొయే మార్గం లేక ఈ పరిస్థితి కనిపిస్తోంది. స్థానిక కొత్తూరు నుంచి సంపెంగతోట మీదుగా ఏడీబీ రోడ్డుకు వచ్చే రోడ్డులో డ్రైన్లు కనిపించని పరిస్థితి ఉంది. దాంతో ఆ రోడ్డు వర్షం తగ్గినా రెండు గంటల వరకు చెరువును తలపిస్తోంది. కొత్తూరులోని కొండ చెరువు పొంగి ప్రవహించడంతో నీరు రోడ్డుపై ప్రవహించింది. విషయం తెలుసుకొని తహసీల్దార్ చెరువు వద్ద గండి కొట్టకుండా ఏర్పాట్లు చేశారు. రైలు పట్టాలపై నీరు చేరడంతో ఇరిగేషన్ డీఈకి తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు రైళ్ల వేగాన్ని తగ్గించారు. పరిస్థితిని రైల్వే మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులు సమీక్షించారు. పట్టణంలోని స్టేషన్ సెంటర్, సత్యనారాయణపురం, సంపెంగ తోట, వెలమపేట, బాస్కర్‌నగర్, సాయినగర్, సీతారామకాలనీ, గణేష్‌కాలనీలు నీటిలో మునిగాయి. మండల పరిధిలో వీకే రాయపురం శివారు కొత్తూరు, మాధవపట్నం చెరువులను తలపిస్తున్నాయి. సామర్లకోట–పెద్దాపురం రోడ్డులోని లేవుట్ స్థలాలు, వ్యాపార ప్రదేశాలు చెరువులుగా మారడంతో ఆయా ప్రాంతాల్లో పార్క్ చేసిన కార్లు, లారీలు నీటిలో చిక్కుకున్నాయి. 50 ఏళ్ల క్రితం సామర్లకోటలోని బడేలమ్మ చెరువుకు అనుసంధానిస్తూ నిర్మించిన అతిపెద్ద డ్రైను మూసుకుపోవడంతో నీరు పోయే మార్గం లేక భారీ వర్షాలు వచ్చిన సమయంలో సామర్లకోట–పెద్దాపురం రోడ్డు చెరువుగా మారుతూ, సమీప ప్రాంతాలు అదే విధంగా అధ్వానంగా మారుతున్నాయి.



సామర్లకోట–పెద్దాపురం రోడ్డు సమీపంలో నీటిలో చిక్కుకున్న కారు, లారీలు



సామర్లకోటలో రైలు పట్టాలపై చేరిన నీరు

నీట మునిగిన రాపాక గార్డెన్



ముంపునకు గురైన రాపాక గార్డెన్

కాకినాడ రూరల్: మండలంలోని తిమ్మాపురం గ్రామ పరిధిలో ఏడీబీ రోడ్డును ఆనుకుని ఉన్న రాపాక గార్డెన్ నీట మునిగింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కురిసిన వర్షంతో రమణయ్యపేట వద్ద నీరు పోయే మార్గం మూసుకుపోవడంతో నీరు ఎగదన్ని ముంపునకు కారణమైంది. స్థానికులు ఈ సమస్యను సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన డ్రైనేజీ అధికారులకు సమస్య వివరించారు. దీంతో వారు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కాలువ వంతెనపై నిర్మాణానికి వేసిన గ్రావెల్ అడ్డంగా ఉందని గుర్తించి దానిని జేసీబీతో తొలగించారు. దీంతో సాయంత్రానికి రాపాక గార్డెన్‌లో నీరు తగ్గుముఖం పట్టింది.



రమణయ్యపేట కాలువపై వంతెన కోసం వేసిన గ్రావెల్‌ను జేసీబీతో తొలగిస్తున్న సిబ్బంది

సూర్యనమస్కారాలు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలోని శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిన ఆదివారం పర్వదినం సందర్భంగా సూర్యనమస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు ఈ కార్యక్రమాన్ని పండితులు ప్రారంభించారు. సూర్యభగవానుడికి వివిధ అసనాలలో ఈ నమస్కారాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి తీర్థ ప్రసాదాలు నివేదించి భక్తులకు పంపిణీ చేశారు.



రత్నగిరిపై సూర్యనమస్కారాలు చేస్తున్న పండితులు

ఆరుగురు జూదరుల అరెస్టు

గోకవరం: మండలంలోని సింగారమ్మచింత ఆలయం వద్ద పేకాటడుతున్న ఆరుగురు వ్యక్తులను గోకవరం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తమకు అందిన సమాచారం మేరకు ట్రైనీ ఎస్సై ఐ.నాగమణి సిబ్బందితో దాడి చేసి పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.43 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి రాజమహేంద్రవరం కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై వివరించారు.